## ఖనిలో 'రన్ ఫర్ జీసస్'



కోల్‌సిటీ: ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చందర్, క్రైస్తవులు

కోల్‌సిటీ, ఏప్రిల్ 19: గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగను పురస్కరించుకొని శనివారం గోదావరిఖనిలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. నగరంలోని ప్రధాన కూడళ్లలో సాగిన ర్యాలీలో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఈ ర్యాలీలో పాల్గొని క్రైస్తవుల్లో ఉత్సాహంనింపారు. కాగా, ఇంటర్ డినామినేషన్ పోస్టల్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద చేపట్టిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా శాంతికి చిహ్నంగా పావురాలను ఎగురవేశారు. అనంతరం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మున్సిపల్ నుంచి ప్రధాన చౌరస్తా మీదుగా నగరంలోని ప్రధాన కూడళ్ల వెంట సాగిన ర్యాలీలో క్రైస్తవులు, యువత భారీ సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

### యేసు దీవెనలతో సంతోషంగా ఉండాలి

పెద్దపల్లి కమాన్, ఏప్రిల్ 19: యేసు ప్రభువు దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని పెద్దపల్లి సీనియర్ సివిల్ కోర్టు ఏజీపీ ఉప్పు రాజు ఆకాంక్షించారు. పెద్దపల్లి టౌన్ ఫాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ సువార్త ర్యాలీని ఉప్పు రాజు జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వ ఐటీఐ కళాశాల మైదానంలో నుంచి పట్టణంలోని పురవీధుల గుండా నిర్వహించిన ర్యాలీలో పలువురు ఫాస్టర్లు, క్రిస్టియన్లు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు తరలివెళ్దాం

రామగిరి ఏప్రిల్ 19: వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో తరలివెళ్లి విజయవంతం చేద్దామని పార్టీ శ్రేణులు పిలుపునిచ్చారు. శనివారం రత్నాపూర్ గ్రామ పంచాయతీలో చలో వరంగల్‌కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఇక్కడ గ్రామశాఖ అధ్యక్షుడు బాద్రపు ప్రశాంత్‌రావు, మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, మాజీ ఎంపీటీసీ ధర్మల రాజా సంపత్, మాజీ ఉప సర్పంచ్ దుబ్బాక సత్యరెడ్డి, నాయకులు కొవ్వూరి సురేశ్, ఉడుత శంకర్, సందవేన కుమార్, పబ్బ మొగిలి, ధర్మల సంజీవ్, యు మధుకర్, బెజ్జల రాజయ్య, సోమారపు కనకయ్య, ధర్మల సాయిచరణ్, జక్కుల మహేశ్, మేకల రవి, ముక్కెర వినయ్, మల్లిగౌడ్, అనిల్, రాజయ్య పాల్గొన్నారు.

## 4న జాబ్ మేళా

పెద్దపల్లి కమాన్, ఏప్రిల్ 19: జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేట్ లిమిటెడ్ సంస్థలో ఉద్యోగాలు కల్పించేందుకు గానూ ఈ నెల 24న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై తిరుపతిరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంస్థలో 12 మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. మరిన్ని వివరాల కోసం నంబర్లలో (9652953759, 8985336947) సంప్రదించాలన్నారు.

## సమస్యలు పరిష్కరించండి

మంథని, ఏప్రిల్ 19: తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శనివారం ఫీల్డ్ అసిస్టెంట్లు ఆర్డీవో సురేశ్, తహసీల్దార్, ఎంపీడీవోలకు వినతి పత్రా లు అందజేశారు. ఇక్కడ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేశ్, ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జెట్టి అర్జున్, తూండ్ల రాజమల్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు రమేశ్, మొగిలి, ప్రవీణ్, దేవేందర్‌రెడ్డి, రమాదేవి పోచయ్య, వెంకటేశ్, తదితరులు ఉన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణకు సహకరించాలి

జ్యోతినగర్, ఏప్రిల్ 19: అగ్ని ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరూ సహకరించాలని ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్‌కుమార్ సమంత పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల ముగింపును పురస్కరించుకొని శనివారం ఎన్టీపీసీ సీఐఎస్ఎఫ్ యూనిట్ ఫైర్ స్టేషన్‌లో జరిగిన ముగింపు కార్యక్రమానికి ఎన్టీపీసీ ఈడీ హాజరై అగ్నిమాపక వీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ సీఐఎస్ఎఫ్ సిబ్బంది అగ్నిమాపక నివారణ ప్రదర్శనలు చేపట్టారు. ఇక్కడ ఎన్టీపీసీ సీఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ అరవింద్‌కుమార్, ఎన్టీపీసీ ఉన్నతాధికారులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఉన్నారు.

## నేడు ఖని స్టేడియంలో 'హెల్త్ టాక్'

కోల్‌సిటీ, ఏప్రిల్ 19: గోదావరిఖని జవహర్‌నగర్‌లో గల సింగరేణి స్టేడియంలో ఆదివారం ఉదయం 6.30గంటల నుంచి హెల్త్‌టాక్ నిర్వహిస్తున్నట్లు జవహర్‌లాల్ నెహ్రూ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి, కరీంనగర్ మెడికవర్ దవాఖాన సహకారంతో ఉదయం స్టేడియానికి వ్యాయామం కోసం వచ్చే సింగరేణి కార్మికులు, రిటైర్డ్ ఉద్యోగులు, మహిళలు, క్రీడాకారులకు గుండెజబ్బు జాగ్రత్తలు–చికిత్స విధానంపై చర్చాగోష్టి ఉంటుందని తెలిపారు.

## వాణి పాఠశాల ఎదుట ఫ్లెక్సీతో జేఏసీ నిరసన

రామగిరి, ఏప్రిల్ 19: సెంటినరీకాలనీలో సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో సాగుతున్న వాణి పాఠశాల ఎదుట జేఏసీ నాయకులు శనివారం ఒక ఫ్లెక్సీని ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించకపోగా, అధిక ఫీజులు వసూలు చేస్తున్నారంటూ ఆ ఫ్లెక్సీలో పేర్కొన్నారు. గతంలో కూడా సింగరేణి అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు. వెంటనే సింగరేణి సీఎండీ, డైరెక్టర్‌కు విజ్ఞప్తి చేస్తూ ఆ పాఠశాలలో సీబీఎస్ఈ సిలబస్ ప్రవేశపెట్టాలని కోరారు

## ముకుందరెడ్డి సేవలు చిరస్మరణీయం

పెద్దపల్లి టౌన్, ఏప్రిల్19: పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుందరెడ్డి ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు కొనియాడారు. శనివారం ముకుందరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ ఏఎంసీ చైర్‌పర్సన్ ఈర్ల స్వరూప, పీఏసీఎస్ మాజీ చైర్మన్ నర్సింహారెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, రాజేందర్‌రెడ్డి, మల్లయ్య, రాజుకుమార్, సురేందర్, పురుషోత్తం ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్ 19: మాజీ ఎమ్మెల్యే ముకుందరెడ్డి వర్ధంతిని స్వగ్రామమైన కూనారంలో నిర్వహించారు. కూనారంలోని గీట్ల విగ్రహం వద్ద గ్రామస్తులు, కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ ఏఎంసీ డైరెక్టర్ దొమ్మటి రాజయ్య, మాజీ సర్పంచ్ దొనికెన విజయమొగిలి, విండో మాజీ చైర్మన్లు కొట్టె సమ్మయ్య, దుంపల పురుషోత్తం, నాయకులు ఉన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే అనుమతులు రద్దు

పెద్దపల్లి టౌన్, ఏప్రిల్19: ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ దవాఖానలపై చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో డాక్టర్ అన్నప్రసన్న కుమారి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కమాన్‌రోడ్ సమీపంలో డాక్టర్ షాహిన్, ఏండీ రమేశ్‌బాబు పేరు మీద బొమ్మనేని దవాఖానను శనివారం తనిఖీ చేసి, మాట్లాడారు. బ్లాక్ లిస్టులో ఉన్న శ్రీసాయి జనరల్ దవాఖానలోనే బొమ్మనేని దవాఖానకు అనుమతులు పొంది నడుపుతున్నారని తెలిపారు. నేమ్‌బోర్డులో ఉన్న డాక్టర్లు , సిబ్బంది పని చేయడంలేదని, దవాఖాన ప్రభుత్వ నింబంధనలకు భిన్నంగా ఉన్నదని, పరిసరాలు బాలేవని మండిపడ్డారు. డాక్టర్లు, ఆపరేషన్ థియేటర్, స్టాఫ్‌నర్సులు, సిబ్బంది, మెడికల్, ల్యాబ్, పరిసరాలు బాలేనందున దవాఖాన అనుమతులు రద్దు చేస్తున్నామని తెలిపారు. అలాగే శ్రీదేవి పిల్లల దవాఖాన, ఫిజియోథెరఫీ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేశారు.

## ప్రభుత్వ భూమిలో
# ప్రైవేట్ వే బ్రిడ్జి?

**ఖమ్మంపల్లిలో అక్రమార్కుల నయాదందా**

- ఇసుక క్వారీ కేంద్రంగా నిర్వహణ
- ఫిర్యాదు అందినా పట్టని అధికారులు
- నాలుగు రోజుల కిందే అందుబాటులోకి
- ప్రభుత్వ ఆదాయానికి గండి

*ఈజీ మనీ లక్ష్యంగా అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. ముత్తారం మండలం ఖమ్మంపల్లిలో నయా దందాకు తెరలేపారు. ఇసుక క్వారీ కేంద్రంగా ప్రభుత్వ భూమిలోనే దర్జాగా ప్రైవేట్ వే బ్రిడ్జి ఏర్పాటు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ముందే ఫిర్యాదు అందినా అధికారులు పట్టించుకోకపోవడంతో యథేచ్ఛగా నిర్మించి, నాలుగు రోజుల కిందే ప్రారంభించి లారీల నుంచి రోజూ వేలాది రూపాయలు వసూలు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు.*



ఖమ్మంపల్లిలోని సర్వే నంబర్ 617లో నిర్మించిన వే బ్రిడ్జి

పెద్దపల్లి, ఏప్రిల్ 19(నమస్తే తెలంగాణ): తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నూతన ఇసుక పాలసీని తీసుకువచ్చిన విషయం తెలిసిందే. దీని ప్రకారం.. రీచ్‌ల వద్ద సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు సర్కారు చెబుతున్నా.. అవన్నీ కాగితాలకే పరిమితమైనట్టు తెలుస్తున్నది. వాస్తవానికి ఇసుక రీచ్‌ల వద్దే ప్రభుత్వమే వే బ్రిడ్జి నిర్మించాల్సి ఉంది. లేదంటే స్థానికంగా ఉన్న ప్రైవేట్ వే బ్రిడ్జిలను లీజు లేదా కిరాయికి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే, ముత్తారం మండలం ఖమ్మంపల్లిలోని ఇసుక రీచ్ అధికారులు వే బ్రిడ్జి నిర్మించలేదు. మానేరు నదిపై అటువైపు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలం తాడిచర్ల నుంచి తాడిచర్ల–2గా రీచ్‌కు అనుమతులు పొందగా, డంపింగ్, ట్రాన్స్‌పోర్టేషన్ మాత్రం ఖమ్మంపల్లి నుంచే కొనసాగుతున్నది. అయితే, ఇక్కడ వే బ్రిడ్జి నిర్మించకపోవడంతో ఇదే అదనుగా స్థానికంగా ఉండే కొంత మంది వసూళ్లకు తెరలేపారు. ఏకంగా ఖమ్మంపల్లి శివారులోని సర్వే నంబర్ 617లో గల ప్రభుత్వ భూమిలో ప్రైవేటుగా వే బ్రిడ్జిని నిర్మించి ఇసుక లారీల నుంచి దర్జాగా వసూళ్లు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. కాగా, దీనిపై జిల్లా మైనింగ్ అధికారి శ్రీనివాస్, టీజీఎండీసీ పీఓ రవీందర్‌ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా వారు అందుబాటులోకి రాలేదు.

### నిబంధనలకు విరుద్ధంగా..

ముత్తారం మండలం ఖమ్మంపల్లి, జిల్లెల్లపల్లి గ్రామాల్లోని ఇసుక రీచ్‌లను రాష్ట్ర మైనింగ్ శాఖ కార్యదర్శి ఎన్ శ్రీధర్, పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష ఇటీవల తనిఖీ చేశారు. ఇసుక రీచ్‌ల వద్ద 400 మీటర్ల మేర సీసీ రోడ్లు నిర్మించాలని, డిస్పాచ్ సెంటర్లను పెంచాలని, 360 డిగ్రీల సీసీ కెమెరాలు, లైట్స్, వే బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని, రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు చర్యలు తీసుకునే విధంగా ఏర్పాట్లు ఉండాలని సూచించారు. ఒకవేళ ప్రభుత్వ వే బ్రిడ్జి లేకపోతే ప్రైవేట్‌గా స్థానికంగా ఉండే వే బ్రిడ్జిలను తమకు అనుసంధానం చేసుకోవాలని నిబంధనలు ఉన్నట్లు చెప్పారు. అయితే, అధికారులు వే బ్రిడ్జి ఏర్పాటుకు చర్యలు తీసుకోకపోవడంతో అక్రమార్కులు యథేచ్ఛగా ప్రభుత్వ భూమిలోనే నిర్మించారు. దీనిపై వారం కింద కలెక్టర్, టీజీఎండీసీ పీవో, తహసీల్దార్‌కు మాజీ సర్పంచ్ సముద్రాల రమేశ్ ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. ఐదు రోజుల క్రితం పంచాయతీ కార్యదర్శి నోటీసులు ఇచ్చినా అప్పటికే నిర్మాణం పూర్తయింది. నాలుగు రోజుల కిందనే బ్రిడ్జి ప్రారంభమై ఇసుక క్వారీ నుంచి వచ్చే లారీలను తూకం వేసే ప్రక్రియ ప్రారంభమైంది. ఇప్పటికైనా వే బ్రిడ్జిని సీజ్ చేసి ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలని మాజీ సర్పంచ్ డిమాండ్ చేస్తున్నారు.

### సర్కారు ఆదాయానికి గండి

వే బ్రిడ్జి నిర్మాణంతో సర్కారు ఆదాయానికి గండి పడుతున్నది. నాలుగు రోజుల క్రితం నుంచి వే బ్రిడ్జి సేవలు అందుబాటులోకి రాగా, ప్రతి రోజూ 40 నుంచి 60 వరకు లారీలు కాంటాకు వస్తున్నాయి. ఒక్కో లారీకి వే బ్రిడ్జి నుంచి ₹200 వసూలు చేస్తున్నారు. అంటే ప్రతి రోజు ₹10 వేల నుంచి ₹20 వేల ఆదాయాన్ని సర్కారు కోల్పోతున్నది.

### సర్వే చేపడుతాం


ప్రభుత్వ భూమిలో వే బ్రిడ్జి నిర్మించారని ఇప్పటికే మాకు ఫిర్యాదులు అందాయి. దీనిపై సమగ్రంగా విచారణ చేపడుతున్నాం. మా మండలానికి రెవెన్యూ సర్వేయర్ లేరు. మంథని నుంచి పిలిపించి సర్వే చేయిస్తాం. వే బ్రిడ్జి నిర్మాణంపై చర్యలు తీసుకుంటాం.

*- మధుసూదన్‌రెడ్డి, తహసీల్దార్ (ముత్తారం)*

## అంతర్ జిల్లా దొంగల అరెస్ట్: డీసీపీ

ఓదెల, ఏప్రిల్ 19: రైతుల వ్యవసాయ కరెంట్ మోటర్లను కొంత కాలంగా దొంగలిస్తున్న ముఠాను పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేశ్ ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు. శనివారం పొత్కపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ పుల్ల కరుణాకర్ వివరాలు వెల్లడించారు. ఓదెల గ్రామానికి సిరిగిరి ప్రసాద్, అంగడి సాయికుమార్ కొంత కాలంగా రాత్రివేళలో కరెంట్ మోటర్లను దొంగలించి.. వచ్చిన డబ్బులతో జల్సాలు చేసుకునేవారు. శనివారం శానగొండ గ్రామంలో అనుమానాస్పదంగా కనిపించగా వారిని వెంబడించి పట్టుకోవడంతో చోరీ ముఠా వివరాలు చెప్పారు. వారి వద్ద నుంచి 39 కరెంట్ మోటర్లు, 750మీటర్ల సర్వీస్ వైర్, ట్రాలీ, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని, ఇద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. ఎస్ఐ రమేశ్, కానిస్టేబుళ్లను అభినందించి నగదు రివార్డులు అందజేశారు. ఇక్కడ పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, తదితరులు ఉన్నారు.

## కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరవధిక సమ్మె



సమ్మె చేపడుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు

రామగిరి, ఏప్రిల్19: రాష్ట్రంలోని 12 విశ్వ విద్యాలయాల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ స్థానిక జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకులు శనివారం నుంచి సమ్మెలోకి వెళ్లారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ, రాష్ట్ర కోఆర్డినేటర్ల పిలుపు మేర కు సమ్మెలోకి వెళ్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అసెంబ్లీ సాక్షిగా శ్రీధర్‌బాబు, మల్లుభట్టి విక్రమార్క, సీతక్క తమ డిమాండ్లు న్యాయబద్ధమైనవని చెప్పారని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇవే డిమాండ్లను విస్మరించడం విడ్డూరంగా ఉందన్నారు. 16 నెలలుగా ప్రభుత్వంలోని అందరూ మంత్రులను కలిసి విన్నవిస్తున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. వారం నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు ప్రకటించినా పెడచెవిన పెట్టడంతోనే శనివారం నుంచి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



ఆలయంలో అమ్మవారికి నైవేద్యం సమర్పిస్తున్న గ్రామస్తులు

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్19: వెన్నంపల్లిలో శనివారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు ఇంటికో బోనంతో శివసత్తుల పూనకాలు, డప్పుచప్పుళ్ల మధ్య ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. పాడి పంట పిల్లాపాపలను సల్లంగా సూడాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు.

## సీఎండీకి అభినందనలు

గోదావరిఖని, ఏప్రిల్ 19: ఒడిశాలో సింగరేణి సంస్థ నైనీ బొగ్గు గనిని విజయవంతంగా ప్రారంభించడాన్ని స్వాగతిస్తూ సీఎండీ బలరాంను శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు సన్మానించి, అభినందనలు తెలిపారు. సీఎండీ మాట్లాడుతూ, వ్యాపార విస్తరణలో సింగరేణి తొలిఅడుగు విజయవంతమైందన్నారు. ఇదే స్ఫూర్తితో ఇతర ఖనిజాల ఉత్పత్తికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇక్కడ రాష్ట్ర కనీస వేతనాల కమిటీ చైర్మన్ జనక్‌ప్రసాద్, గుర్తింపు కార్మిక సంఘం జనరల్ సెక్రటరీ రాజ్‌కుమార్, సంస్థ డైరెక్టర్లు సత్యనారాయణరావు, సూర్యనారాయణరావు, వెంకటేశ్వర్లు, సీపీపీ జీఎం మనోహర్, మార్కెటింగ్ జీఎం ఎన్‌వీ రాజశేఖర్ ఉన్నారు.

## పెన్షన్ ఫండ్ నిధి కేటాయింపు

గోదావరిఖని, ఏప్రిల్ 19: సింగరేణి కార్మికుల పెన్షన్ పథకానికి సంబంధించి టన్నుకు రూ.20 పెన్షన్ ఫండ్ కేటాయింపునకు శనివారం యాజమాన్యం అంగీకరించింది. ఎంపీ గడ్డం వంశీకృష్ణ పార్లమెంట్‌లో కార్మికుల పెన్షన్‌పై విన్నవించగా, సింగరేణి కంపెనీ ప్రతి టన్నుపై రూ.20 పెన్షన్ ఫండ్‌ను కేటాయింపునకు అంగీకరించింది. దీంతో రూ.140కోట్ల భారీ నిధి పెన్షన్‌ఫండ్‌కు చేరనున్నది. అలాగే సింగరేణి రిటైర్డ్ కార్మికుల పింఛన్‌ను పెంచాలని కోరుతూ కేంద్ర ఖాయిలాశాఖ కార్యదర్శి, సీఎంపీఎఫ్‌వో బోర్డు ఆఫ్ ట్రస్టీస్ చైర్మన్‌కు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లేఖ రాసినట్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## సమస్యలు పరిష్కరించండి

మంథని, ఏప్రిల్ 19: తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శనివారం ఫీల్డ్ అసిస్టెంట్లు ఆర్డీవో సురేశ్, తహసీల్దార్, ఎంపీడీవోలకు వినతి పత్రాలు అందజేశారు. ఇక్కడ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేశ్, ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జెట్టి అర్జున్, తూండ్ల రాజమల్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు , తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో కటింగ్‌లు వద్దు

- ఎమ్మెల్యే విజయరమణారావు
- పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



పెద్దపల్లి రూరల్: నిట్టూరులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి, ఏప్రిల్19: రైతుల నుంచి సేకరించిన వరి ధాన్యంలో తాలు, తేమశాతం పేరిట ఎలాంటి కటింగ్‌లు చేయవద్దని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో హాకా (ది హైదరాబాద్ అగ్రికల్చర్ కోఆపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. రైతులు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఇక్కడ ఏఎంసీ చైర్‌పర్సన్ ఈర్ల స్వరూప, వైస్‌చైర్మన్ మల్లారెడ్డి, తదితరులు ఉన్నారు.

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్19: పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ప్రారంభించారు. ఇక్కడ పెద్దపల్లి ఏఎంసీ చైర్‌పర్సన్ ఈర్లస్వరూప సురేందర్, వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి, పెద్దపల్లి, అప్పన్నపేట పీఏసీఎస్ చైర్మన్లు మాదిరెడ్డి నర్సింహారెడ్డి, చింతపండు సంపత్, సీఈవోలు మెట్టు మదన్‌మోహన్, గడ్డి తిరుపతి, ఏవో కాంతాల అలివేణి, మండలాధ్యక్షుడు ఏడెల్లి శంకరయ్య ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్ 19: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే విజయరమణారావు ప్రారంభించారు. ఇక్కడ తహసీల్దార్ జగదీశ్వర్‌రావు, డీటీ శంకర్, పీఏసీఎస్ చైర్మన్లు రాంచంద్రారెడ్డి, గజవెల్లి పురుషోత్తం, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, మాజీ జడ్పీటీసీ సదయ్య, సీఈవోలు శ్రీనివాస్, విజేందర్ పాల్గొన్నారు.

మంథని రూరల్, ఏప్రిల్ 19: అక్కెపల్లి, మహబూబ్‌పల్లి, నగరంపల్లి, పుట్టపాక, శ్రీరాంనగర్, లక్కెపూర్‌లో కొనుగోలు కేంద్రాలను డైరెక్టర్లు, నాయకులతో కలిసి మంథని పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రారంభించారు. ఇక్కడ సంఘం డైరెక్టర్లు రావికంటి సతీశ్‌కుమార్, మాచీడి రాజుగౌడ్, రాజబాబు, కిషన్‌రెడ్డి, దేవళ్ల విజయ్‌కుమార్, నేతలు నాగేంద్రశంకర్, పర్వతాల్, శంకర్, రాకేశ్, సురేశ్, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు.

ముత్తారం, ఏప్రిల్ 19: ఖమ్మంపల్లి, జిల్లాలపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు శనివారం ప్రారంభించారు. ఇక్కడ ఏపీఎం దొమ్మటి పద్మ, సీసీ రాధిక, తదితరులు ఉన్నారు.

## 'భూభారతి'తో సమస్యలు పరిష్కారం



సమావేశంలో మాట్లాడుతున్న విప్ లక్ష్మణ్ కుమార్

ధర్మారం, ఏప్రిల్19: భూభారతితో భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ధర్మారం మండలంలోని నంది మేడారం రైతు వేదిక వద్ద అదనపు కలెక్టర్ డీ వేణు, కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి రైతులకు భూభారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, సామాన్య ప్రజలకు మేలు జరిగేవిధంగా భూభారతి చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు. అనంతరం బంజేరుపల్లిలో ఇందిరమ్మ ఇంటి బేస్‌మెంట్ పూర్తి చేసుకున్న లబ్ధిదారు పులిపాక మల్లమ్మకు లక్ష రూపాయల చెక్కును ప్రభుత్వ విప్, కలెక్టర్ అందించారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో బీ గంగయ్య, తహసీల్దార్ ఎండీ వకీల్, ఎంపీడీవో అయినాల ప్రవీణ్‌కుమార్, ఎంపీవో రమేశ్, ఏఎంసీ చైర్మన్ లావుడియా రూప్లానాయక్, వైస్‌చైర్మన్ లింగయ్య పాల్గొన్నారు.

### 21న అవగాహన సదస్సు

ఎలిగేడు ఏప్రిల్ 19: మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈ నెల 21న ఉదయం 10 గంటలకు భూభారతి–కొత్త ఆర్వోఆర్ చట్టం–2025పై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని తహసీల్దార్ భషీరొద్దీన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## కొనుగోళ్లలో కోతలు విధించవద్దు

పెద్దపల్లి, ఏప్రిల్ 19: తాలు, తరుగు పేరిట ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి కోతలు విధించవద్దని రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్ నుంచి సన్నబియ్యం సరఫరా, ధాన్యం కొనుగోళ్లపై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్‌తో కలిసి మంత్రి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి కలెక్టర్ కోయ శ్రీహర్ష హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటికే 300 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. ఇక్కడ పౌర సరఫరాల సంస్థ మేనేజర్ ఎం శ్రీకాంత్, డీఎంవో ప్రవీణ్ కుమార్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్ ఉన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

సుల్తానాబాద్‌రూరల్, ఏప్రిల్ 19: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ పేర్కొన్నారు. మండల న్యాయ సేవాధికారా సంస్థ ఆధ్వర్యంలో రేగడి మద్దికుంట గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఇక్కడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, సెంకడ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య, ఎస్ఐ శ్రావణ్‌కుమార్, లోక్ అదాలత్ సభ్యులు మాడూరి ఆంజనేయులు, ఆవునూరి సత్యనారాయణ, శివకృష్ణ ఉన్నారు.

## 'సన్నబియ్యం' పంపిణీతో సానుకూల స్పందన

గోదావరిఖని/కోల్‌సిటీ, ఏప్రిల్ 19: రేషన్‌షాప్‌ల ద్వారా అందిస్తున్న సన్న బియ్యం పంపిణీతో ప్రజల నుంచి సానుకూల స్పందన లభిస్తున్నదని స్థానిక ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. శనివారం స్థానిక 46వ డివిజన్ అడ్డగుంటపల్లి ఎస్సీ కాలనీలో సన్నబియ్యం తీసుకున్న లబ్ధిదారులు అమృత నివాసంలో సన్నబియ్యం భోజనం చేశారు. ఇకనుంచి ప్రతినెల రేషన్‌షాప్‌ల ద్వారా నాణ్యమైన సన్న బియ్యం అందిస్తామని తెలిపారు. ఇక్కడ తహసీల్దార్ ఈశ్వర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

## యుడైస్ సర్వే ప్రారంభం

ముత్తారం, ఏప్రిల్ 19: ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో యుడైస్ సర్వే ప్రారంభమైంది. కస్తూర్బా గాంధీ పాఠశాలలో శనివారం డైట్ కాలేజ్ స్టూడెంట్ మౌనిక సర్వే నిర్వహించారు. విద్యార్థుల వివరాలు సేకరించారు. యుడైస్‌లో నమోదైన సంఖ్య మేరకు విద్యార్థులు ఉన్నారా? లేదా అని ఆమె పరిశీలించారు. అదేవిధంగా ఎంఈవో హరిప్రసాద్ పాఠశాలలో తనిఖీ చేసి, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని సూచించారు. ఇక్కడ స్పెషల్ ఆఫీసర్ స్వప్న, టీచర్లు ఉన్నారు.

## విజయోత్సవ వేడుక

గోదావరిఖని, ఏప్రిల్ 19: ఇస్రో చేపట్టిన శాటిలైట్ టెక్నాలజీ 50 సంవత్సరాలు పూర్తి కావడంతో శనివారం స్థానిక సింగరేణి పాఠశాల సెక్టార్2లో ఆర్యభట్ట విజయోత్సవ వేడుక జరిగింది. పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు ఆర్యభట్ట ఉపగ్రహం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇక్కడ పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం స్వర్ణలత, రాధిక సుజాత, శ్రీలత, రేష్మ ఉన్నారు.

## ఎన్నికల హామీలను తుంగలో తొక్కుతున్నరు

ముత్తారం, ఏప్రిల్ 19: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కారు తుంగలో తొక్కుతున్నదని.. మిత్రపక్షం సీపీఐ ఎమ్మెల్యేతో ప్రభుత్వం పూటకో ప్రకటన చేయిస్తున్నదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోతుపెద్ది కిషన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. పేదింటి ఆడబిడ్డల వివాహానికి కల్యాణలక్ష్మి పథకం ద్వారా లక్ష నూటపదహారు రూపాయలతో పాటు అదనంగా తులం బంగారం ఇస్తామని ప్రకటించడమే కాకుండా మహిళలకు ప్రతి నెల రూ.2,500 వారి ఖాతాలో జమ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రస్తుతం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కొత్తగూడెంలో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసి, తులం బంగారం ఇప్పట్లో ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి లేదని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## హామీలు అమలుచేయాలి

ముత్తారం, ఏప్రిల్19: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుచేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండలాధ్యక్షుడు బండారి సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డికి మండలంలోని ఉద్యమకారులతో కలిసి శనివారం వినతిపత్రం అందజేశారు. వెంటనే 250గజాల ఇంటి స్థలంతో పాటు రూ.25వేల పెన్షన్, హెల్త్‌కార్డులు, బస్, రైల్వేపాస్‌లు అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యమకారుల సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు.

## సీబీఎస్ఈ బోధనకు అనుమతి

గోదావరిఖని, ఏప్రిల్ 19: సెక్టార్–3 సింగరేణి హైస్కూల్‌లో సీబీఎస్ఈ బోధనకు అనుమతులు లభించాయి. సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సంస్థ చైర్మన్ బలరామ్ చొరవతో బోధనకు అనుమతులు జారీ అయ్యాయి. ఈ విద్యా సంవత్సరంలో ఒకటో తరగతి నుంచి 8వ తరగతి వరకు అనుమతులు లభించడంపై కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కాగా, రానున్న రోజుల్లో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంగణంలోనూ సీబీఎస్ఈ పాఠశాల నెలకొల్పేందుకు చర్యలు తీసుకోనున్నట్లు సింగరేణి సీఎండీ బలరామ్ తెలిపారు.

**ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ మర్రి కుమార్, తండ్రి: బక్కయ్య, వయస్సు: 34 సం.లు, వృత్తి: బిజినెస్, ఇంటి నెం. 2-17, అందుగులపల్లి, పెద్దపల్లి జిల్లా, పెద్దకల్వల రెవెన్యూ గ్రామము, పెద్దపల్లి మున్సిపాలిటి కోడ్ నెంబర్ 2016012 యందలి ప్లాట్ నెం. 19, సర్వే నెం. 93/A/i, విస్తీర్ణము: 196.33 చదరపు గజములు సరియగు 164.15 చదరపు మీటర్లు గల ఖాళీ నివేశన స్థలమునకు ప్లాన్ జతపరిచిన ప్రకారం హద్దులు: లో కల ఈ హద్దులు.

ఉత్తరం: గొడిసెల సురేష్ గారి ఖాళీ స్థలము ప్లాట్ నెం. 18
దక్షిణం: గొడిసెల సురేష్ గారి ఖాళీ స్థలము ప్లాట్ నెం. 20
తూర్పు: ఇతరుల ఖాళీ స్థలము
పడమర: 30 ఫీట్ల వెడల్పు గల రోడ్

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాదీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

**ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, Sri/Smt. CHINTHAKINDI SATYANARAYANA, S/o. Narasingam, aged about 39 yrs, Occ: Business, H.No. 4-35, Jayyaram, Palakurthy, Peddapalli, All that piece and parcel of Agricultural land admeasuring 0.0600 Ac.Gts in Jayyaram(V), Palakurthy (M), Peddapalli District, survey No. 218/1, having TD-Cum-Pass Book Number TS20090090748 within the limits of local body and bounded by లో కల ఈ హద్దులు.

NORTH: Road
SOUTH: Gadhela Poshalu and others
EAST: Road
WEST: Chintha Kindi Rajesham and Others

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాదీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్, బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

**BRS T-SHIRTS**

★వరంగల్ దగ్గర ఎల్కతుర్తిలో జరిగే BRS సభకు మీ నాయకుడి & మీ ఫోటోతో ఉన్న T-SHIRTS మీరు కోరిన విధంగా ప్రింట్ చేసి ఇస్తాము. 7416385350.
NT-325302-All

**CHANGE OF NAME**

★Chawdarapu Rajendar, S/o. Mallaiah (Old Name) H.No. 4-18, Padira, Yellareddypet Mandal, Rajanna Sircilla Dist. my Name was changed to Chowdarapu Rajendher (New Name)
NTK-330217

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవాలిసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189